# సగటు సుబ్బారావు విజయం

**టెక్నో**



**బెండకాయలాంటి సుబ్బారావు ముదిరిపోతాడేమో అని ఓ సుబ్బలక్ష్మితో ముడిపెట్టించేశారు. మొదట్లో వ్యవహారాలన్నీ బాగానే ఉన్నాయి. సుబ్బారావుకి ట్రాన్స్‌ఫర్ వచ్చి, ఇంకో ఊళ్ళో కాపురం పెట్టాక సుబ్బారావు బలహీనతలు కనిపెట్టిన లక్ష్మి ధోరణి మారింది**

సుబ్బారావు హోంవర్క్ లెక్కలతో కుస్తీ పడుతున్నాడు. ఎంత చదివినా అర్థం కావట్లేదు. జుట్టు ఒక్కసారి పీక్కొన్నాడు- తలలో దాక్కొన్న తెలివి బయటకి వస్తుందేమోనని.

"ఐదేళ్ళ క్రిందట తండ్రి వయసు కొడుకు వయసుకు మూడురెట్లు. ఐదేళ్ళ తరువాత తండ్రి వయసు, కొడుకు వయసుకు రెట్టింపు. ఇప్పుడు తండ్రి వయసెంత? కొడుకు వయసెంత?"

ఐదేళ్ళ క్రితం మూడురెట్లున్నది, ఐదేళ్ళ తర్వాత రెట్టింపు ఎలా అయ్యిందో, ఎంత ఆలోచించినా అంతు బట్టట్లేదు. ఏమిటో ఈ పాడు లెక్కలు. చచ్చినా రావట్లేదు.

పుస్తకం మూసేద్దామనుకొన్నాడు. బెత్తం పుచ్చుకొని కొట్టడానికి సిద్ధంగా ఉన్న మాష్టారు ఒక్కసారి గుర్తుకొచ్చారు.

అమ్మబాబోయ్! ఈ లెక్కలు చెయ్యకపోతే రేపు చంపేస్తారు. అందులోనూ సురేష్ వాళ్ళంతా వాళ్ళ నాన్నగార్లతో చెప్పించుకొని, చేసుకొస్తారు. తనకి చూపించమన్నా చూపించరు. నాన్న చెప్పడు సరికదా తిడ్తారు. వాళ్ళందరినీ మాష్టారు మెచ్చుకొంటారు. తనని మాత్రం దెబ్బలు కొడ్తారు. తనంటే ఇష్టంలేదు చాలా కోపంకూడా.

అని తలుచుకోగానే వణుకు పుట్టింది.

ఇంతలో చెల్లాయి సుబ్బారావు దగ్గర కొచ్చింది "అన్నయ్యా. ఈ లెక్క ఎలా చెయ్యాలో చెప్పవా?"

అసలే చిరాగ్గా ఉన్నాడేమో. విసుగ్గా మొహంపెట్టి "లెక్కలులే.. ఏంలేదు పో" అన్నాడు.

దాంతో కోపంవచ్చి సుబ్బారావు నోట్సుతీసి విసిరేసింది. పుస్తకం అట్ట చిరిగిపోవడంతో, ఒక్కసారి కోపంగాలేచి, చెల్లాయి వీపుమీద రెండంటించాడు. సుబ్బారావుని మళ్ళీ కొట్టి గట్టిగా ఏడుపు లంకించుకొంది.

"ఏరా వెధవా, మళ్ళీ ఏంకొట్టుకుచస్తున్నార్రా ఛీఛీఛీ. వెధవకొంప నరకమయిపోతోంది" లోపలనుంచి అమ్మ అరుపు వినిపించింది.

అసలువిషయం తెలుసుకోకుండా తననే తిట్టేటప్పటికి ఇంకాస్త తిక్కరేగి, మళ్ళీ చెల్లాయిని కొట్టి" నీ మూలాన్నే అమ్మ నన్ను తిడ్తోంది" అని అరిచాడు.

ప్రక్కగదిలోంచి చిరాగ్గా 'అడుగుపెట్టిన నాన్న, సుబ్బారావు కొట్టడంచూసి, చెల్లాయిని ఎత్తుకొని "ఏడవకమ్మా" అని ఓదారుస్తూ, కిందకిదింపి, బెల్టుతీసాడు.

సుబ్బారావు గజగజా వణికిపోవడం మొదలెట్టాడు.

"ఏరా లం...చిన్నదాన్ని పట్టుకుకొట్టవద్దని ఎన్నిసార్లు చెప్పాలి. గొడ్డులా మేపుతోంటే తిన్నదరగట్లేదా" అని దబదబా కొట్టడంమొదలెట్టాడు.

బలవంతాన్న ఓర్చుకొంటూ కళ్ళమ్మట నీళ్ళు కారుతోంటే, అబ్బా అని మాత్రం అంటున్నాడు. నాన్న కోపం చూసి బెదిరిపోయిన చెల్లాయి ఏడుస్తూ "నాన్నా కొట్టకు నాన్నా" అని అడ్డుపడడంతో "చావు ముం.... చస్తున్నాం వీళ్ళతో వేగలేక" అని చెప్పు లేసుకొని బయటకి వెళ్ళిపోయాడు.

చెల్లాయి చెప్పడంతో పరుగెత్తుకొచ్చిన అమ్మ "అయ్యో. అయ్యో...." అంటూ ఒక ప్రక్క దెబ్బలకి వ్యాజిలెన్ రాస్తూనే, సుబ్బారావుని సాధించడం మొదలుపెట్టింది.

"ఉన్న ఒక్కదాన్నీ కొట్టడం. తన్నులు తినడం, ఊళ్ళో వాళ్ళతో తగూ పెట్టుకోడం, దెబ్బలు తినడం, బుద్ధిలేదు వెధవకి."

సుబ్బారావు మౌనంగా వింటున్నాడు. "హుం. అందరికీ తనే లోకువ. చెల్లాయి తప్పు చేసినా తనదే తప్పు. తననే కొడ్తారు. మొన్న రాజా తనని కొట్టినప్పుడు చెల్లాయి. యింట్లో చెబితే ఇంట్లో కూడా తనని కొట్టారు. స్కూల్లోనూ తననే కొడ్తారు. నేనంటే ఎవరికీ ఇష్టంలేదు" అని ఆలోచిస్తున్నాడు. కళ్ళమ్మట నీళ్ళు జారుతోంటే.

అతని మానసిక భావాలు తెలుసుకునే నేర్పు తల్లికి లేదు. తండ్రికీ లేదు. స్కూల్లో మాష్టారికీలేదు. వాళ్ళకి తెలిసిందల్లా కొట్టడం, తిట్టడం.

అమ్మా, నాన్నలన్నా. మాష్టారన్నా, తోటి కుర్రాళ్ళన్నా ఏర్పడిన భయం. సగటు స్థాయి




నుంచి పైకి ఎదగనియ్యక పోవడంవల్ల నగటు మార్కులతోటే టెన్తు పాసయ్యాడు.

* * *

జూనియర్ కాలేజీలో సుబ్బారావుని జేర్పించారు. కోఎడ్యుకేషన్ అవ్వడంవల్ల, పదహారేళ్ళ వయసు ప్రభావంతో ఏ అమ్మాయిని చూసినా ఏదో పులకింత కలుగుతోంది. మాట్లాడాలన్న తపన రేగుతోంది. అయితే మాట్లాడాలన్న ఆలోచనకే పులకించే గుండె, మాట్లాడే అవకాశం తెచ్చుకోడానికి బలహీనమైపోతోంది.

క్లాసురూంలో ప్రవేశించగానే అమ్మాయిల వైపుకి దృష్టిపోయి. నళిని దగ్గర ఆగింది. నళిని కూడా సుబ్బారావుని చూసి తననే చూస్తున్నాడన్న కోపంతో మొహం చిట్లించి, తల తిప్పేసుకొంది.

రోజూ ఇంతే. తననే చూడగానే అసహ్యించుకొన్నట్టు మొహం పెడ్తారు. తను అందంగానే ఉంటాడు. కాని వీళ్ళకి చూడగానే కోపం వచ్చేంత లోపం ఏముందో?

ఆలోచిస్తూ గుమ్మంకేసి చూస్తున్నాడు.

ఇంతలో రాజేష్ క్లాసులోకి వచ్చాడు.

చామనఛాయగానే ఉన్నా, జీన్స్ పాంట్ మీద డిస్కోషర్ట్ వేసి, సన్నగా ఈల వేసుకుంటూ, దానికి లయబద్ధంగా భుజాలూపుతూ

పుస్తకాలు బెంచీమీద విసిరేసి ఆడవాళ్ళ దగ్గరికి వెళ్తున్నాడు. అప్పటిదాకా నేల, ఆకాశం ఒకళ్ళ మొహాలు ఒకళ్ళు చూచుకొంటున్న ఆడవాళ్ళ మొహాలు ఒక్కసారి వికసించాయి. రాజేష్ హడావిడిగా వాళ్ళతో కబుర్లు చెప్తూ జోకులు వేస్తున్నాడు.

రాజేష్ రాగానే ఆడవాళ్ళలో వచ్చిన మార్పుతో సుబ్బారావులో కలవరం మొదలయ్యింది.

తనకంటే అందగాడు కాదు కానీ తనని చూస్తే మొహం తిప్పుకొనే వాళ్ళే, రాజేష్‌తో చక్కగా కబుర్లు చెప్తారు. ఏమైనా రాజేష్ తనకంటే గొప్పవాడు. డబ్బుంది. మంచి స్టయిల్‌గా ఉంటాడు. మంచి బట్టలేస్తాడు. హోటళ్ళకీ, సినిమాలకీ బాగా ఖర్చు పెడతాడు. మరి తనో !!! ఇంట్లో ఎప్పుడైనా రూపాయి ఖర్చు పెట్టుకోమని ఇస్తే గొప్ప విషయమే! సంవత్సరానికి రెండు జతలు మాత్రమే కొంటారు. అంతా తన దురదృష్టం.

ఇలా తనని తానే మానసికంగా తక్కువ చేసుకొని సుబ్బారావ్, రాజేష్‌తో మాట్లాడటమే గొప్ప విషయంగా భావించేవాడు. రాజేష్‌కి సుబ్బారావులో జంకు అర్థంచేసుకొని, తమతో కలుపుకొని ఉత్సాహపరిచేటంత అవసరం లేదు.

* * *

"గురూ సుబ్బారావ్. ఈ డ్రాఫ్టింగ్ ఎలా చెయ్యాలి?" ఫైల్‌లోంచి తలెత్తిన సుబ్బారావుకి ఎదురుగా రామం నిలబడున్నాడు.

"ఏదీ ఇదా దీనికైతే........అంతే"

"కొంచెం పూర్తిచేసెయ్ గురూ, నాకర్థం కాక ఛస్తున్నా. ప్లీజ్" సుబ్బారావుని మొహమాటపెట్టేశాడు.

మౌనంగానే అందుకొని అనుకొన్నాడు. "ఈ రామం, సుందరం, ముకుందం. ముగ్గురికి ముగ్గురే. తనని మొహమాటపెట్టి పనంతా అప్పగిస్తూ ఉంటారు. చక్కగా మాట్లాడి ఆఫీసర్‌ని బుట్టలో వేస్కొన్నారు. ఆయనకిఊళ్ళో ఏ పని కావాలన్నా, ఇట్టే చేసేసో ఉంటారు. ఆఫీసరు వాళ్ళతో చక్కగా కబురు చెప్తాడు. తన దగ్గరకొస్తే చాలు, ఆఫీసరు దర్పం చూపిస్తాడు. అంతెందుకు టైపిస్ట్ మణిమాల కూడా తనతో ముభావంగానే ఉంటుంది. తనూ ఎక్కువ మాట్లాడలేదు. ఎందుకంటే భయం. ఓ రకమైన సిగ్గూ మరి.

తంచనుగా అయిదయ్యేటప్పటికి అంతా భయం పడతారు, తనకి ఫైళ్ళన్నీ అప్పచెప్పి. తను బయట్టకి వెళ్ళేడప్పటికి ఏ ఏడు గంటలో అవుతుంది. వీళ్ళకున్నన్ని తెలివితేటలు తనకుంటే ఎప్పుడో బాగుపడి ఉండేవాడు" విరసంగా నవ్వుకొన్నాడు.

ఆరోజు ఆదివారం కావడంతో వసారాలో కుర్చీ వేసుకొని కూర్చున్నాడు. ఎదురుగా ఉన్న డాబా ఇంట్లో సుజాతా, సురేఖా వీళ్ళంతా కబుర్లు చెప్పుకొంటున్నారు. వాళ్ళకేసి ఓరగా చూస్తూ తలతిప్పుకొంటున్నాడు. వాళ్ళమధ్యలో కూర్చొని కబుర్లు చెప్తే ఎలా ఉంటుందో ఊహించుకొని, ఆనందిస్తున్నాడు.



నిలబడి

"పరీక్ష ఫీజు కట్టనివాళ్ళని పరీక్ష హాల్లో కూర్చోనివ్వం" టీచర్ అన్నాడు విద్యార్థులతో.

వెంటనే ఓ విద్యార్థి లేచి "పర్వాలేదు సార్ నేను నిలబడి రాయగలను."

—రజనీశకుంతల (హైదరాబాద్)

రోడ్డుమీద కేక వినిపించింది.

"గాజులమ్మా గాజులు, రకరకాల గాజులు, రంగురంగుల గాజులు. ఇదుగో గాజులు ఇలారా" సుజాతా బృందం పిలిచింది. గాజుల వాడు రాగానే వాణ్ణి కంగారు పెట్టేసి. హడావిడి చేస్తూ బేరం సాగిస్తున్నారు.

బేరం కుదిరాక వాళ్ళ చేతులు పట్టుకొని, నెమ్మదిగా గాజులెక్కిస్తున్నాడు.

సుబ్బారావు కోపంగా లేచి పళ్ళు కొరుక్కున్నాడు.

"ఒరేయి. ఇడియట్. నువ్వే నాకంటే గొప్పోడివేరా. హాయిగా వాళ్ళ చేతులు పట్టుకొని, గాజుల వంకని వాళ్ళని ముట్టేసుకొంటున్నావు వెధవ. నన్ను కలలోకూడా పట్టుకోనివ్వట్లేదు" బాధగా అనుకుంటూ, ఆ దృశ్యాన్ని చూడలేక లోపలికి వెళ్ళిపోయాడు.

* * *

బెండకాయలాంటి సుబ్బారావు ముదిరిపోతాడేమో అని ఓ సుబ్బలక్ష్మితో ముడిపెట్టించేశారు. మొదట్లో వ్యవహారాలన్నీ బాగానే ఉన్నాయి. సుబ్బారావుకి ట్రాన్స్‌ఫర్ వచ్చి, ఇంకోఊళ్ళో కాపురం మొదలుపెట్టాక, సుబ్బారావు బలహీనతలు కనిపెట్టిన లక్ష్మి ధోరణి మారిపోయింది.

కొంచెం కాఫీ ఇస్తావా లక్ష్మీ".

నేనిక్కడేం ఆడుకోవట్లేదు. అయినా లోపలికొచ్చి తీసుకోలేరా? పెద్ద మొనగాడిలా బయట కూర్చొనే బదులు".

మారు మాట్లాడకుండా లోపలికొచ్చి, లక్ష్మి పక్కన కూర్చుని "సరదాగా అడిగాను లక్ష్మీ. దానికే అంత కోపం ఎందుకు చెప్పు".

"నా మొహం. నాకో సరదానా. ఇంకోటా.


## అమ్మకం

అచిరకాలంలో అత్యంత ప్రజాదరణ పొందిన "చార్మినారు" బ్రాండ్ "టంపో" (సిమెంట్ సబ్ టూల్‌ట్)ను మా సనీ. పౌసరింగ్ ఫ్లోరింగులకు (R.C.C. కు తప్ప) వాడండి

తయారు చేయువారు:

శ్రీ లక్ష్మి ఇండస్ట్రీస్

హనుమాన్ జంక్షన్ కృష్ణాజిల్లా-521105.







### సగం

"మీ ఇంట్లో దెయ్యం వుంటే నాకేం భయంలేదుగాని అద్దె ఎంత ?" అడిగాడు రంగనాథ్

"నాలుగొందలు...." చెప్పాడు ఇంటి యజమాని.

"నేను రెండువందలిస్తాను" అన్నాడు రంగనాథ్.

"మిగతా సగం ?"

"దెయ్యం వుంటోందిగా" అన్నాడు తెలివిగా రంగనాథ్.

—డి. సీతాదేవి (తెనాలి)

ప్రొద్దున్న తొమ్మిదింటికే ఆఫీసుకి తయారు రాత్రి తొమ్మిదింటిదాకా వదలంగాయే. ఓ సినిమా లేదు. షికారులేదు. సాయంత్రాలు బిక్కు బిక్కుమంటూ కూర్చోవాలి...." ఇలా సాగిపోతున్న లక్ష్మి దోరణిని అదుపులో పెట్టే శక్తి ఎలాగా లేదుకనుక, మాట్లాడకుండా వింటూ మనసులో "ఓ మహాతల్లీ, నీకుకూడా నేను లోకువే. నీ ఎత్తిపొడుపులకి నేను సమాధానం ఎలాగా చెప్పలేను. దిసీజ్ మై వీక్‌నెస్. అయాం ఇన్ఫిరియర్ టు ఆల్" అని సమాధాన పరుచుకున్నాడు.

* * *

కంటికొక జోడూ, ఇంట్లో ఒక తోడూ, అంటూ ఓ అబ్బాయి తయారయ్యాడు. కొడుకు గురించి తను పట్టించుకునే అవసరం లేకుండానే, తల్లిప్రభావంతో ఓస్వతంత్రత ఏర్పరచుకొన్నాడు. తన సమరత ఎంతో సుబ్బారావుకి తెలుసు నుక ఈ విషయం పట్టించుకోలేదు.

ఒకరోజు ఆఫీసుఫైలు ముందర పెట్టుకొని అందులో దీర్ఘంగా మునిగిపోయిన తరుణంలో కొడుకు శ్రీధర్ వచ్చి "నాన్నా ఈ లెక్క ఎలా చెయ్యాలో చెప్పవా" అనడిగాడు.

"ఇప్పుడు నన్నేం డిసర్బ్ చెయ్యకు. బయటకి ఫో" అన్నాడు చిరాగ్గా.

చిన్నబోయిన మొహంతో వెళ్తున్న శ్రీధర్‌ని చూడగానే తన గతం గుర్తుకొచ్చింది.

"నాన్న తనని ఇలా తిట్టి పంపినందుకు, ఏడుస్తూ పడుకొని తరువాత రోజు మాష్టారి చేత దెబ్బలు తిన్నాడు. తనూ అలానే చేస్తే వీడుకూడా నాలాగే తయారౌతాడు. వాడు మాత్రం ఇలా కాకూడదు"

అందుకే లేచి కొడుకుని దగ్గర కూర్చో పెట్టుకుని లెక్కలన్నీ చేయించాడు శ్రీధర్ మొహంలో కనిపించిన ఆనందంతో మొట్ట మొదటిసారి జీవితంలో సంతృప్తిగా చిరునవ్వు నవ్వాడు

* * *

"నాన్నా నాకు స్కూలు ఫస్టొచ్చింది" శ్రీధర్ ఎగురుతూ గర్వంగా చెప్పాడు, అప్పుడే ఆఫీసునుంచి వచ్చిన సుబ్బారావుతో.

ఆనందం పట్టలేక కొడుకుని ఎత్తుకొని "వెరీగుడ్. నా కొడుకంటే ఇలా ఉండాలి" అన్నాడు.

పక్కనే ఉన్న సుబ్బలక్ష్మి వెంటనే అందుకొని "ఆ.... అయితే మీ పోలికలు రాలేదు. వస్తే ఈ పాటికి తన్నులు తింటూ ఉండేవాడు వాళ్ళ మాష్టారి చేతిలో" అంది ఎత్తిపొడుస్తున్నట్టుగా.

ఒక్కక్షణం, ఊహూ ఒక్కక్షణంలో అతిచిన్న భాగం సేపు. చిన్నబోయింది సుబ్బారావు మొహం. తనకి పుట్టినవాడుకూడా తన కంటె గొప్పవాడే అని చులకనగా మాట్లాడినందుకు.

అయితే వెంటనే విప్పారింది గర్వంగా. "వాడు నాకొడుకు. హి ఈజ్ మై సన్. నాకంటే గొప్పవాడైతే నాకుఆనందమే. అయాం సుపీరియర్ టు సో మెనీ ఫాదర్స్. యస్. నేను ఇప్పుడు చాలామంది తండ్రులకన్నా గొప్పవాణ్ణి" కొడుకుని ముద్దు పెట్టుకుంటూ సుబ్బలక్ష్మితో అన్నాడు.

మూతి తిప్పుకొని వోవలికెళ్ళిన సుబ్బలక్ష్మిని కూడా ఆ రోజు ఓడించానన్న ఆనందం మొహంలో తొంగి చూసింది.

రాత్రి మంచంమీద శ్రీధర్‌ని జోకొడ్తూ, ఏదో రాసుకోవల్సి వచ్చి "ఒరేయ్ బీరువాలో ఎర్రఫైల్ తీసుకురారా" అన్నాడు.

శ్రీధర్ కళ్ళు మూసుకునే, మొహం చిట్లించి "నేను తీసుకురాను బాబూ. నిద్ర పోవాలి" అన్నాడు.

కొడుకు కేసి కోపంగా చూసిన వాడే మళ్ళీ తమాయించుకొని, చిరునవ్వుతో శ్రీధర్ తల నిమిరి, ఫైలు తెచ్చుకోడానికి ప్రక్క గదిలోకి వెళ్ళాడు. *




వరముల బలహీనత ధాతుదౌర్బల్యము శీఘ్ర స్ఖలనము, సుఖదాంపత్య జీవితమునకు ఉత్తమ చికిత్స. సుఖవ్యాధులు చర్మవ్యాధులు మొదలగు దీర్ఘ వ్యాధులకు సంప్రదించండి.

అనుభవముగల ఆయుర్వేద వైద్యులు

**Dr. B. H. HANUMANTHA RA(O)**
(Govt. Regd.)

ప్రతినెల ఖమ్మం హోటల్ మయూరి (శేషమహల్ లాడ్జి)లో 23, 24 25 తేదీల లోనూ నెల్లూరు అజంతా లాడ్జి ట్రంకురోడ్‌లో 3, 4, 5, 6 తేదీలలో క్యాంపు కలదు. సంప్రదించండి.

**ఆశా క్లినిక్**

విజయాటాకీసువద్ద విజయవాడ-2.

